ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 268
బుధవారం 14 అకోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## గోదావరి జిల్లాలకు మహర్దశ..

భారీ పెట్టుబడులపై మంత్రి లోకేశ్ హర్షం
కాకినాడ సీఐఐ సదస్సు ద్వారా ఏపీకి రూ.4,256 కోట్ల పెట్టుబడులు
రాష్ట్రవ్యాప్తంగా 14వేలకు పైగా ఉద్యోగాల కల్పన అంచనా
గోదావరి జిల్లాలు బ్లూ ఎకానమీ, ఎంఎస్ఎంఈలలో కీలకం కానున్నాయన్న లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 13)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కాకినాడలో నిర్వహించిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రాంతీయ సదస్సు విజయవంత మైంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.4,256 కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ ▶మిగతా 2లో

# చంద్రబాబుతో భేటీ అయిన తమిళనాడు సీఎం విజయ్

సీఎం హోదాలో ఏపీకి తొలిసారి వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్
తెలుగు గంగ, గోదావరి-కావేరి అనుసంధానంపై ఏపీ, తమిళనాడు సీఎంల చర్చలు
భేటీకి ముందు కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 13)

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య కీలకమైన అంతర్రాష్ట్ర జల పంపకాలపై చర్చించేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో చెన్నై నగరానికి తాగునీరు ▶మిగతా 2లో





## సీట్ల సర్దుబాటుపై చర్చలు.. పవన్ కల్యాణ్‌తో కూటమి నేతల భేటీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 13)

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు కొనసాగుతున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా ముఖ్యనేతలు భేటీ అయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆధ్వర్యంలో చర్చలు జరిపిన నేతలు.. ఏయే చోట్ల ఏ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలన్నదానిపై చర్చించారు. తాజాగా.. పవన్ కల్యాణ్‌తో ఆయా పార్టీల ముఖ్యనేతలు చర్చిస్తున్నారు.

# కొలిక్కిరాని కూటమి చర్చలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 13)

నగరపాలక సంస్థల మేయర్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ పోస్టుల్లో ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న విషయంలో కూటమి పార్టీల చర్చలు కొలిక్కి రాలేదు. ఆ పోస్టులకు రిజర్వేషన్లు ఖరారైనందున.. అక్కడ ఏ పార్టీకి బలమైన అభ్యర్థులున్నారన్న దాన్నిబట్టి తదుపరి చర్చలు కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సోమవారం జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో వీరి భేటీ జరిగింది. మొదట జనసేన నేతలతో చంద్రబాబు విడిగా భేటీ అయ్యారు. దానికి కొనసాగింపుగా జరిగిన చర్చల్లో వారితో పాటు మాధవ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. రిజర్వేషన్ల అంశంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలిసింది. రిజర్వేషన్లపై తమతో ముందే చర్చించి, కొన్ని మార్పులు చేస్తే బాగుండేదని జనసేన నేతలు అభిప్రాయపడినట్టు సమాచారం. రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, ఎంత శాస్త్రీయంగా, పారదర్శకంగా చేసిందీ చంద్రబాబు వారికి వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభాకు సంబంధించిన నిర్దిష్ట లెక్కలున్నాయని, బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్ కూడా వేశాక ఆ ప్రక్రియలో ఇక ప్రభుత్వపరంగా జోక్యం చేసుకోవడం కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసినట్టు సమాచారం. వైకాపా ప్రభుత్వ హయాంలో రిజర్వేషన్లను ఇష్టారాజ్యంగా చేయడంతో 2

# పరిశ్రమలకు అనుమతులు సులభతరం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 13)

రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని మరింతగా మెరుగుపరచడంతో పాటు పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే విషయంలో జాప్యాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రభుత్వం నిబంధనల సరళీకరణ, నియంత్రణల తొలగింపు (డీరెగ్యులేషన్) రెండో విడత చర్యలు చేపట్టిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు, నిర్వహణకు అవసరమైన ఎన్‌వోసీలు, లైసెన్సులు, అనుమతుల సంఖ్య 10 కంటే తక్కువ చేస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు.

### నిరుపేద కుటుంబాలకు అండగా 'సమావేశి ఆజీవిక యోజన'



రాష్ట్రంలోని అత్యంత నిరుపేద కుటుంబాల్ని గుర్తించి.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'సమావేశి ఆజీవిక యోజన' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. 'దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్' కింద ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో వివరించారు. 'యానాది, చెంచు సామాజిక వర్గాల జనాభా ఎక్కువగా ఉన్న 26 మండలాల్లోని 650 గ్రామ సంఘాల ద్వారా 10 వేల కడు నిరుపేద కుటుంబాల్ని ఎంపిక చేస్తారు. ఉపాధి సఖుల ద్వారా వీరికి ప్రకృతి వ్యవసాయం సహా వివిధ రంగాల్లో జీవనోపాధి కల్పించడానికి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించే ఏర్పాటు చేస్తారు. ఈ నెల 21 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. నవంబరు 16న కడు నిరుపేద కుటుంబాల జాబితా ప్రకటిస్తాం' అని మంత్రి పేర్కొన్నారు.

## విలేకరులు కావలెను



మార్కాపురం జిల్లాలో సొంత ప్రింటింగ్ యూనిట్ తో సాగుతున్న
షణ్ముఖ వెలుగు దినపత్రిక లో పనిచేసేందుకు
ఆసక్తి ఉన్న విలేకరులు సంప్రదించగలరు...

కావలసిన సెంటర్లు
మార్కాపురం టౌన్, మార్కాపురం మున్సిపాలిటీ,
దోర్నాల, గిద్దలూరు, రాచర్ల, అర్థవీడు,
హనుమంతునిపాడు, సి ఎస్ పురం,
వెలిగండ్ల.
Contact : 9494177939, 8332000048



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

E-Paper : www.shanmukhavelugu.com

## మొదటిపేజీ తరువాయి

# కొలిక్కిరాని కూటమి చర్చలు

తీవ్ర విమర్శలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సీట్ల సర్దుబాటుపై తదుపరి చర్చలు కొనసాగించేందుకు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు మంగళవారం జనసేన కార్యాలయానికి వెళతారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మనోహర్ తదితరులతో చర్చిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మంగళవారం మరోసారి సమావేశమవుతారు. స్థానిక సంస్థల్లో స్థానాల సర్దుబాటుపై మంగళవారం ఒక స్పష్టత వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

# గోదావరి జిల్లాలకు మహర్దశ..

ప్రకటించారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 14,000కు పైగా కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. సోమవారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా మంత్రి లోకేశ్ ఈ వివరాలను వెల్లడించారు. కాకినాడ సదస్సు భారీగా పెట్టుబడులను ఆకర్షించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బ్లూ ఎకానమీ (సాగర ఆధారిత ఆర్థిక వ్యవస్థ), ఎంఎస్ఎంఈ రంగాల్లో గోదావరి జిల్లాలు రాష్ట్రానికి దిశానిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "చూజ్ స్పీడ్, చూజ్ ఏపీ" నినాదంతో పెట్టుబడిదారులకు స్పష్టమైన సందేశం ఇస్తున్నామని, వేగవంతమైన అనుమతులతో వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ సదస్సుకు సంబంధించిన విశేషాలతో కూడిన వీడియోను మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

# చంద్రబాబుతో భేటీ అయిన తమిళనాడు సీఎం విజయ్

అందించే తెలుగు గంగ ప్రాజెక్టు కింద కృష్ణా జలాల విడుదల, ప్రతిపాదిత గోదావరి–కృష్ణ–కావేరి నదుల అనుసంధానం వంటి అంశాలపై ఇరువురు నేతలు ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది తమిళనాడుకు కేటాయించిన నీటిలో చాలా తక్కువ వాటా మాత్రమే అందడంతో, నీటి విడుదలపై చర్చించేందుకు ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.

ఈ సమావేశంలో ఏపీ తరఫున మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు తమిళనాడు సీఎం విజయ్‌కు పరిచయం చేశారు. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సీఎం విజయ్, నేరుగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాత్రికి జరగనున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకల్లో పాల్గొని, అనంతరం ఆయన చెన్నైకి తిరిగి వెళ్లనున్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 13)**

మండలంలోని నికరంపల్లి గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పల్లెపండుగ 2.0లో భాగంగా రూ.15 లక్షలతో నిర్మితమైన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఇదే గ్రామంలో రూ.32 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని





ప్రారంభించారు. తదుపరి అదే గ్రామంలో రూ.36 లక్షలతో 15 ఫైనాన్స్ నిధుల ద్వారా నిర్మితమైన విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభించారు. మొత్తంగా నికరంపల్లి గ్రామంలో మొత్తంగా రూ.83 లక్షల విలువైన పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మునుపెన్నడూ లేని విధంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మా గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, పంచాయతీరాజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేంతవరకు మా పోరాటం ఆగదు

## ఎంప్లాయిస్ యూనియన్ హెచ్చరిక

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 13)**



పొదిలి డిపో ఆవరణలో అధికారులు అవలంబిస్తున్న యూనియన్ పక్షపాత వైఖరికి నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. దీక్షాపరులు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఏ దివాకర్ (కండక్టర్), డి మనోహర్ దాస్ (డ్రైవర్) లకు రీజనల్ నాయకులు డిసిహెచ్ అంజయ్య, వి పద్మ, సీనియర్ కండక్టర్ లు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. దీక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ డిఎం నిబంధనలకు విరుద్ధంగా చార్ట్ బ్లాంక్లను పూరించి అమలు చేయుటను వెంటనే నిలిపివేయాలన్నారు. బస్సులు స్క్రాప్ కావడం వలన సర్వీసులు కోల్పోయి స్పేర్లో ఉంటూ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నందున కొత్తగా చార్టు వేయాలని, సీనియర్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా గ్యారేజీ ఉద్యోగుల ఖాళీలను న్యాయబద్ధంగా భర్తీ చేయాలన్నారు. టిఐ 3 సుబ్బయ్య యూనియన్ పక్షపాత వైఖరిని అవలంబిస్తూ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి, ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ డిఎం సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపలేదన్నారు. ఒక యూనియన్‌కు కొమ్ము కాస్తున్నారన్నారు. ఇప్పటికైనా డిఎం స్పందించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యడల సమస్య పరిష్కరించే వరకు ఈ దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి డిపో కార్యదర్శి పి ఓబులేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర మెయింటినెన్స్ మెంబర్ పి కొండలరావు, జిల్లా సహాయ కార్యదర్శి పిఏఎన్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, మహిళా ఉద్యోగులు, అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు మృతికి మంత్రి గొట్టిపాటి సంతాపం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)**

జె పంగులూరు మండలం మల్లవరం గ్రామానికి చెందిన ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు గుండెపోటుతో మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒంగోలులోని ఆయన పార్థివ దేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, దివంగత బాలిన రామసుబ్బారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.






# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 13)**

మండలంలోని మున్నంవారిపాలెం శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో గ్రామ పెద్దలు, ఎంప్లాయిస్ అధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు వేదమాత గాయత్రిగా అనుగ్రహించిన అమ్మవారు మూడో రోజు దుర్గమ్మ శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచారు. పూజారి ఓరుగంటి సుబ్బారెడ్డి అధ్వర్యంలో గాయత్రీ అమ్మవారికి, అన్నపూర్ణ దేవికి గంధం లేదా పసుపు రంగు వస్త్రాన్ని సమర్పించి అమ్మవారికి గారెలు, క్షీరాన్నం, దధ్యోజనం నివేదించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోకి తిరుపతిస్వామిరెడ్డి, సుమలత దంపతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

14.10.26 బుధవారం



## తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సమావేశంలో ఎంపి మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)

తమినాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి పై చర్చించారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో పాఠశాలలు, కళాశాలలు తెరిస్తే కఠిన చర్యలు

### జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు


పత్రికా ప్రకటన

దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహించరాదు - శ్రీ సామా సుబ్బారావు

జిల్లా విద్యాశాఖాధికారి, మార్కాపురం

మార్కాపురం

తేది: 10-10-2026

మార్కాపురం జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ మరియు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దసరా సెలవుల సందర్భంగా పాఠశాలలను నిర్వహించరాదని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సామా సుబ్బారావు గారు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం ప్రకటించిన సెలవుల షెడ్యూల్‌ను అన్ని పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెలవుల సమయంలో ప్రత్యేక తరగతులు, అదనపు బోధన తరగతులు లేదా ఇతర విద్యా కార్యక్రమాల పేరుతో విద్యార్థులను పాఠశాలలకు పిలవరాదని స్పష్టం చేశారు.

జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు (MEOలు), సంబంధిత పర్యవేక్షణ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలను పాటించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించి పాఠశాలలు నిర్వహించిన యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

విద్యార్థులు దసరా సెలవులను ఆనందంగా, సురక్షితంగా గడపాలని, తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యాలు ఈ విషయంలో సహకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సామా సుబ్బారావు గారు తమ ప్రకటనలో తెలియ జేసినారు.

జిల్లా విద్యాశాఖాధికారి
District Educational Officer
Markapuram District, A.P.

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 13)

రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినా పొదిలి పట్టణంలోని పలు ప్రయివేటు పాఠశాలలు ఆ నిబంధనలను తుంగలో తొక్కాయి. గడిచిన రెండు రోజులుగా ప్రతి రోజు పదో తరగతి విద్యార్థులకు సిలబస్ త్వరగా పూర్తి చేయాలనే నెపంతో విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేశారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పాఠశాలలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత స్పందించారు. తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు బుధవారం నుంచి జిల్లాలో ఎక్కడైనా,

4

## దసరా సెలవులను ఆనందంగా గడపండి ప్రమాదాలకు దూరంగా ఉండండి



### ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

### ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి

### మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)

దసరా సెలవులను విద్యార్థులు, యువత, వారి తల్లిదండ్రులు ఆనందంగా, సురక్షితంగా గడపాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సూచించారు. సెలవుల సమయంలో సరదాగా గడిపే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. దసరా సెలవుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల శివార్లలోని చెరువులు, బావులు, కాలువలు, ఇతర నీటి వనరుల వద్దకు పిల్లలు, యువకులు ఈత కోసం వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి లోతుపై అవగాహన లేకుండా నీటిలోకి దిగడం ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ఈత రాని వారు ఇతరుల ఒత్తిడికి లోనై నీటిలోకి దిగవద్దని స్పష్టం చేశారు. విద్యార్థులు సెలవుల సమయంలో పర్యాటక ప్రాంతాలను సందర్శించేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. పర్యాటక ప్రాంతాలను సందర్శించే సమయంలో పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని, అక్కడి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో వెళు న్నారు అనే విషయాలపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్ర ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు.

**మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు**

మైనర్లు (18 ఏళ్లలోపు వారు) సరదా కోసం ద్విచక్ర వాహనాలు లేదా ఇతర మోటారు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని ఎస్పీ హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే సంబంధిత వాహన యజమానులు, తల్లిదండ్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, జరిమానా మరియు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో

4

## చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

### అన్నపూర్ణదేవి ఆలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన వాసవి అమ్మవారు

### వాసవి అమ్మవారికి ధాన్యాభిషేకం నిర్వహించిన శ్రీమతి లక్ష్మి పద్మావతి

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 13)

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు మంగళవారం శ్రీ పార్వతీ దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవ రావు శ్రీమతి శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు,శిద్దా పాండురంగరావు దంపతులు ఆద్వర్యంలో ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతల చే కుంకుమ అర్చన,

4



## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు విధిగా పాటించాలి

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరి బి సాయి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను విధిగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరి బి సాయి ప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ బి సాయి ప్రసాద్, పిఆర్ అండ్ ఆర్ డి స్పెషల్ సీఎస్ కాంతిలాల్ దండే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణ తేజ, తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, సంబంధిత అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి రాజబాబు కలెక్టర్ కార్యాలయంలోని విసి హాల్ నుండి పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా ముందుగా ఎస్టి, ఎస్సీ, బిసి, మహిళా రిజర్వేషన్లను విధిగా పాటించాలని ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ అధికారులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని, సిఫార్సులను ఆమోదించవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి 2011 సెన్సెస్ గణాంకాలను ఆధారంగా చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు చర్యలు ▶4లో



## లాడ్జిలో యువకుడి మృతి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 13)

పొదిలి పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలో ఉన్న ఒక ప్రైవేట్ లాడ్జిలో సయ్యద్ కరీముల్లా (22) అనే యువకుడు మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఒక నిశ్చితార్థ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన యువకులు గత రెండు రోజులుగా ఈ లాడ్జిలోనే బస చేస్తున్నారు. గదిలో యువకుడు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన లాడ్జి నిర్వాహకులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ సిబ్బందితో కలిసి సదరు లాడ్జి వద్దకు చేరుకున్నారు. మృతదేహాన్ని, గదిని పరిశీలించి ప్రాథమిక ఆధారాలు సేకరించారు. యువకుడి మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం మృతికి సంబంధించి పూర్తి వివరాలు, వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.



# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

నవావరణ పూజ,అమ్మవారికి వారికి పంచామృత అభిషేకాలు అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోస్త్రం,పారాయణం,నైవేద్యం,హారతి,తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. శ్రీ దేవి శరన్నవరాత్రి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆలయ ధర్మ కర్తలు శ్రీ శిద్దా రాఘవ రావు శ్రీమతి లక్ష్మి పద్మావతి దంపతులు,శిద్దా పాండురంగరావు దంపతులు,కుటుంబ సభ్యులు ఆద్వర్యంలో వాసవి మహిళా భక్తులతో కలసి అమ్మవారికి ధాన్యాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు స్వయంగా తీసుకువచ్చిన ధాన్యంతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించడం విశేషంగా జరిగింది.బుధవారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యం తో పాటుగా అమ్మవారికి కుంకుమ పూజలు,సౌందర్యం లహరి,మణి ద్వీప వర్ణన పారాయణం జరుగునని శ్రీమతి లక్ష్మి పద్మావతి తెలిపారు.శిద్దా వెంకటేశ్వర్లు,శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు, కొణిజేటి సువర్ణ,గాదంశెట్టీ లక్ష్మి,చలువాది మాధవి,కూరపాటి ధనలక్ష్మి,దా సువర్చల, ఏ.అరుణ,చీమకుర్తి కి చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## దసరా సెలవులను ఆనందంగా గడపండి ప్రమాదాలకు దూరంగా ఉండండి

ఉంచుకుని వారికి వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న చెరువులు, జలాశయాలు, కాలువలు, ఇతర నీటి ప్రవాహ ప్రాంతాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. విద్యార్థులు, యువత తమ విలువైన ప్రాణాలను క్షణిక సరదా కోసం ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, తల్లిదండ్రులు, పోలీసుల సూచనలు పాటిస్తూ దసరా సెలవులను సురక్షితంగా, సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ కోరారు.

## దసరా సెలవుల్లో పాఠశాలలు, కళాశాలలు తెరిస్తే కఠిన చర్యలు

ఎవరైనా ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు పదో తరగతి విద్యార్థుల సిలబస్ పేరుతో పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని తెలిపారు.

మార్కాపురం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, ప్రైవేట్ పాఠశాలలను దసరా సెలవుల్లో పాఠశాలలు, కళాశాలలు నిర్వహించారాదని జిల్లా విద్యాశాఖధికారి సామా సుబ్బారావు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఎంఇఈఓలు, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి, పాఠశాలల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు విధిగా పాటించాలి

తీసుకోవాలని అందులో భాగంగా పోలింగ్ సిబ్బంది ఏర్పాటు, రూట్ ఆఫీసర్లు జోనల్ ఆఫీసర్, నియామకం చేపట్టాలన్నారు. వార్డు, మండలం జిల్లాలకు సంబంధించి నివేదికలను త్వరితగతిన అందించాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చిరంజీవి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, డిపిఓ అనుపమ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)
ఒంగోలు నగరంలోని 28వ డివిజన్ నందు కత్తుల శివశంకర్‌ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పరామర్శించారు. అనంతరం నగరంలోని 49వ డివిజన్ సరోజిమయూరి థియేటర్ నందు పెళ్ళూరి చిన్న వెంకటేశ్వర్లును, నగరంలోని సంఘమిత్ర హాస్పిటల్ నందు చప్పిడి నాగార్జునని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చెట్టివారిపల్లిలో పోలీసుల పర్యటన

ప్రజలకు ఎన్నికల పై అవగాహన
శాంతిభద్రతల పరిరక్షణ పై సూచనలు





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 13)
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా వైఎస్సార్ కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ సూచనలతో మైదుకూరు అర్బన్ సీఐ డి హాజివలి, మైదుకూరు అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చెట్టివారిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి గొడవలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ విభేదాలతో గ్రూపులుగా ఏర్పడి ఘర్షణలకు దిగవద్దని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ హాజీవలి మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే మైదుకూరు టౌన్ సిఐ 9121100618, అర్బన్ ఎస్ఐ నెంబర్లకు 9121100619, 9121100620 ఫోన్ చేయాలని కోరారు. అత్యవసరం అయితే 102 నెంబర్ ఫోన్ చేసి ప్రజల సమస్యలు తెలియజేయవచ్చని తెలిపారు.

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని, ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు.

# బాధ్యతలు మారవచ్చు బాలల సంక్షేమం పట్ల మన నిబద్ధత మారదు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)**

బాలల సంక్షేమ బాల నేరస్తుల సంస్కరణ వీధి బాలల సంక్షేమ శాఖ ఇన్చార్జి డైరెక్టర్ వి వసంత బాల జారీ చేసిన సర్కులర్ ప్రకారంబాలల సంక్షేమ కమిటీ బాధ్యతల బదిలీ సందర్భంగా బాలల సంక్షేమ కమిటీ ప్రకాశం జిల్లా చైర్మన్ వేము రామాంజనేయులు గత 4 సంవత్సరాల 10 నెలల 15 రోజుల పాటు విధులు నిర్వహించిన అనంతరం, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015 ప్రకారం బాలల సంరక్షణ, రక్షణ, పునరావాసం, సంక్షేమానికి సంబంధించిన రికార్డులు, ఫైళ్లను టి శివశంకర్, కె సుమనశ్రీ, డి నీలిమతో కలసి తదుపరి నూతన గుంటూరు జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఎం అనురాధ, ఆర్ రామతులసమ్మ, బి రవికుమార్, బి లక్ష్మయ్యకు డిపిఓ ఒంగోలు, గుంటూరు డిపిఓ శ్రీధర్, ఫరూక్ బాషా సమక్షంలో అప్పగించడం ఒక బాధ్యతాయుతమైన పరిపాలనా ప్రక్రియ. ఈ సుదీర్ఘ ప్రయాణంలో బాలల హక్కుల పరిరక్షణ, ఆపదలో ఉన్న పిల్లలకు తగిన సంరక్షణ, బాలల ఉత్తమ ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించడం వంటి అంశాల్లో నా వంతు కృషి చేయడం సంతృప్తినిచ్చింది. జువెనైల్ జస్టిస్ చట్టం, 2015లోని సెక్షన్ 27, 30 నిర్దేశించిన కమిటీ బాధ్యతలు, విధులను దృష్టిలో ఉంచుకుని, ప్రతి బాలుడికి న్యాయం, రక్షణ, గౌరవం, మెరుగైన భవిష్యత్తు అందాలనే లక్ష్యంతో ఈ బాధ్యతలను నిర్వహించాను. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలో 33 దత్తత ప్రక్రియ ఇచ్చి ప్రథమ స్థానంలో ఉన్నది. అదే విధంగా పోస్టర్ కేర్, ఆఫ్టర్ కేర్, పోక్సో కేసులు, మిస్సింగ్ చైల్డ్, రన్నవే చైల్డ్, నెగ్లెటెడ్ చైల్డ్, చైల్డ్ లేబర్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ కేసులు, రన్ అవే కేసులు, విద్య కొనసాగుటకు కెజిబివి స్కిల్ ట్రైనింగ్ కొరకు తిరుపతికి పంపిన కేసులు, పిఎం కేర్స్, స్పాన్సర్ షిప్, ముఖ్యంగా పిల్లల్ని తీర్చిదిద్ది తల్లిదండ్రులకు అప్పగించే విషయంలో ఎంతో తృప్తి, సంతోషదాయకమైన విషయం ఆనందం. ఇప్పుడు రికార్డులు, ఫైళ్లను అప్పగించే ఈ సందర్భంలో బాలల ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని అత్యంత బాధ్యతతో, పారదర్శకంగా, చట్టబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నాను. తదుపరి కమిటీ కూడా బాలల హక్కుల పరిరక్షణలో అంకితభావంతో పనిచేస్తూ, పిల్లల సంక్షేమానికి మరింత కృషి చేయాలని మనస్ఫూర్తిగా

### ప్రకాశం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ వేము రామాంజనేయులు

కోరుకుంటున్నాను. ఇది ఒక అధికారిక ప్రక్రియ మాత్రమే కాదు, బాలల సంక్షేమం పట్ల నిరంతరం కొనసాగాల్సిన బాధ్యతకు ఒక ముఖ్యమైన మైలురాయి. నా సానుకూల ఆలోచన ఏమిటంటే పదవులు తాత్కాలికం, సేవా స్ఫూర్తి శాశ్వతం. బాధ్యతలు మారవచ్చు, కానీ బాలల పట్ల మన ప్రేమ, వారి హక్కుల పట్ల మన గౌరవం, వారి ఉజ్వల భవిష్యత్తుపై మన ఆశ ఎప్పటికీ మారకూడదు. బాలల సంరక్షణ, రక్షణ, పునరావాసం, పునఃసమీకరణలో లైన్ డిపార్ట్మెంట్లు అందించిన సమన్వయం, సేవలు, తక్షణ స్పందన, సహకారం ఎంతో విలువైనవి. ఇన్నేళ్ల సేవలో మాకు సహకరించిన న్యాయవ్యవస్థ, జిల్లా యంత్రాంగం, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లేబర్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ఙాఌజ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్, స్వచ్ఛంద సంస్థలు, సివిల్ సొసైటీస్, బాలల సంరక్షణ సంస్థలు, డీపీవో, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా సహచరులందరికీ, కమిటీ సభ్యులు కు హృదయపూర్వక ధన్యవాదాలు. గత అనుభవాలు మనకు పాఠాలు నేర్పుతాయి. వర్తమానం మనకు బాధ్యతను గుర్తుచేస్తుంది. భవిష్యత్తు మనకు కొత్త ఆశలను అందిస్తుంది. మన ప్రయాణం ముగిసినా మనం వెలిగించిన ఆశాదీపం కొనసాగాలి. ప్రతి బాలుడి చిరునవ్వే మన సేవకు నిజమైన గుర్తింపు. బాలల సంక్షేమం కోసం నా సానుకూల ఆలోచనలు, సేవాభావం, సహకారం ఎల్లప్పుడూ ప్రకాశం జిల్లాలో కొనసాగుతాయి. బాలల హక్కుల పరిరక్షణ మన బాధ్యత - వారి ఉజ్వల భవిష్యత్తు మన లక్ష్యం.




## గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 13)**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రజాదర్భార్ కార్యక్రమంలో గ్యాస్ వినియోగదార్లు సబ్సిడీ నగదు సంబంధిత బ్యాంకు ఎకౌంటు నందు జమ చేయు విషయ మై ఇబ్బంది పడుచున్నారని వినియోగదార్లు ఫిర్యాదు చేయగా సదరు విషయమై ఎమ్మెల్యే సూచనల మేరకు మంగళవారం తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు, గ్యాస్ ఏజెన్సీ మేనేజ్మెంట్ వారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ సబ్సిడీ ఎలిజిబిలిటీ లిస్ట్, సబ్సిడీ అమౌంట్, జమ ఆలస్యమగుట గల సాంకేతిక సమస్యలు కారణముల గురించి చర్చించారు. సంబందిత రికార్డు 24గంటల లోపు తహశీల్దారు వారి కార్యాలయం ఇవ్వవలసినదిగా ఆదేశించారు. అలాగే పల్నాడు జిల్లా సప్లై ఆఫీసర్తో ఫోన్లో మాట్లాడి సంబందిత జమ కానీ వినియోగదారుల జాబితాను ఇప్పించవల్సినదిగా మాచర్ల తహశీల్దారు వారు కోరారు. అదే విధంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి ఈకేవైసీ సమస్యలు, ఇతర సాంకేతిక సమస్యలను పరిష్కారం చేయవలసినదిగా డిప్యూటీ తహశీల్దారు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.

## వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా మాజీ ఎంపీపీ చౌడేశ్వరి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 13)**

వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా దాసరి చౌడేశ్వరీ నియమిస్తూ తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు .ఈమె ఐదు సంవత్సరాలపాటు రెంటచింతల ఎంపీపీగా పని చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి తీవ్రంగా కృషి చేస్తానన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని చౌడేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎన్ భాస్కర్రెడ్డి, గొట్టం భాస్కర్రెడ్డి, గుండా కిషోర్, టౌన్ అధ్యక్షులు కాయిటి వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

## క్యూఆర్ కోడ్ ని ఎత్తివేయాలి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 13)**

అప్పయ్య రేషన్ పంపిణీకి ప్రతిబంధకంగా ఉన్న క్యూఆర్ కోడ్ని ఎత్తివేయాలని అలాగే డీలర్లకు ఇచ్చే కమిషన్ పెంచాలని కోరుతూ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు అప్పయ్య కోరారు. ఆయన నేతృత్వంలో మంగళవారం తాసిల్దార్ మర్రి దీప్తికి వినతి పత్రం అందజేశారు. రెండుసార్లు స్కానింగ్ చేయడం వల్ల సమయం వృధా అవుతుందని రేషన్ కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. రేషన్ కు వచ్చే వారందరూ నిరుపేద కూలీలు కావడంతో ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో షేక్ బుజ్జి, జ్ఞానయ్య ,దండే అంజనీ కుమార్, కొత్త అంజి, తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఎంఎస్ స్వామినాథన్ పరిశోధనా సంస్థ బృందం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)**

రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి పర్యవేక్షణలో ఎంఎస్ స్వామినాథన్ పరిశోధనా సంస్థకు చెందిన ఏడుగురు సభ్యుల బృందం జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది. మొదట కందులూరు గ్రామంలో రైతు కాట్రగడ్డ లక్ష్మి గారు సాగు చేస్తున్న కంది ఏ-గ్రేడ్ నమూనా క్షేత్రాన్ని పరిశీలించి, నవధాన్యాల సాగు, విత్తన గుళికల వినియోగం, దోస అంతర పంట సాగు ద్వారా పొందుతున్న అదనపు ఆదాయం గురించి తెలుసుకున్నారు. అనంతరం రైతు దాసయ్య మామిడి తోటను సందర్శించి, అంతర పంటల సాగు విధానాలు, పంటల నిర్వహణ, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి కొత్తపట్నం గ్రామంలోని అంకమ్మతల్లి జీవ వనరుల కేంద్రాన్ని సందర్శించిన బృందానికి, కేంద్రం సభ్యులు కషాయాలు, ద్రావణాల తయారీ విధానాన్ని ప్రదర్శించి వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలోని తొమ్మిది సార్వత్రిక సూత్రాలను వివరించి, వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం రైతులు రామలింగం, జ్యోతి, కాటా సురేంద్ర సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించి, రసాయన వ్యవసాయానికి, ప్రకృతి వ్యవసాయానికి మధ్య ఉన్న తేడాలు, సాగు పద్ధతులు, రైతుల అనుభవాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో మహిళా సంఘ సభ్యులతో బృందం నేరుగా మాట్లాడి తెలుసుకుంది. ఆరోగ్యం, పోషకాహార విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారు పొందుతున్న ప్రయోజనాలు, వినియోగిస్తున్న ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వివరాలను సేకరించింది. ఈ కార్యక్రమంలో పరిశోధనా సంస్థ బృంద సభ్యులు, రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యాలయ ప్రతినిధులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీమతి సుభాషిణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డీలర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 13)**

డీలర్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పొదిలి మండల రేషన్ డీలర్లు మంగళవారం తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డిని



ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. మండల పరిధిలోని డీలర్ల సమస్యల పై చర్చించి, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులను తీర్చి, డీలర్లకు తగిన భద్రత, సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు రత్నం, నరసింహారావు, మస్తాన్వలి, బుజ్జి, నారాయణరెడ్డి, నరేంద్ర, అంజి, కాటూరి శ్రీను, వెంకటేశ్వర్లు, డేవిడ్ రాజు, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ నది పయనం....

**రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు**

**తొమ్మిది రోజులలో గుండ్ల బ్రహ్మేశ్వరం నుండి గుండయ్య పాలెం వరకు 29 గ్రామాల నది పయనం**

**దాసరి శ్రీనివాసులకు ఘన స్వాగతం పలికిన వేణుగోపాల స్వామి ఆలయ నిర్వాహకులు**





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 13)**

మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఈవో కొప్పుల కోటిరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, వీరభద్రస్వామి ఆలయ సింగిల్, ట్రస్ట్ చైర్మన్ రెళ్ల సాంబశివరావు, మండల రెవెన్యూ తహసిల్దార్, కొండ శిరీష, వీఆర్వో బి నాగమణి, గ్రామ పెద్దలు, మహిళలు భారీ స్థాయిలో రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ దాసరి శ్రీనివాసులుకు పూర్ణ కుంభంతో, మేళ తాళాలతో అంగరంగ వైభవంగా ఘన స్వాగతం పలికారు. ఈయన వేణుగోపాలస్వామి ఆలయంలో, వీరభద్రస్వామి ఆలయంలోని దేవుళ్లను దర్శించుకుని వేదపండితులైన కారంపూడి రమణాచార్యులు, ఓరుగంటి పవన్ కుమార్ శర్మ, విట్టపు రమణయ్య శర్మ, కారంపూడి సాయి, ఓరుగంటి శ్రీవాత్సవశర్మలు సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దయ దర్శనాలు ముగించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ సీడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఇన్ కొలబో రేషన్ విత్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ స్కూల్ ఆధ్వర్యంలో చేపడుతున్న నదీ ప్రయాణం సుమారు తొమ్మిది రోజులు 13 మండలాల్లోని 29 నదీ పరివాహక గ్రామాలలో మొదటగా గుండ్ల బ్రహ్మేశ్వరం నుండి గుండయ్యపాలెం వరకు సుమారు 280 కిలో మీటర్ల వరకు రోజుకు 31కిలో మీటర్ల ప్రకారం ప్రయాణం కొనసాగుతుందన్నారు. ఈయన ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా సుమారు మూడు సంవత్సరాల పాటు విధులు నిర్వహించారన్నారు. ప్రకాశం జిల్లా వాసినని ఈ ప్రాంతం అంటే నాకు మక్కువ ఎక్కువ అని అన్నారు. ఆలయ నిర్వహకులు, గ్రామ ప్రజలు నాపై చూపిన ఆదరాభిమానాలను నేను జీవితంలో మర్చిపోను అన్నాడు. నదీ పరివాహక ప్రాంతాల సంస్కృతి, భౌగోళిక ప్రాముఖ్యత పై విశేషమైన అభిమానం అన్నారు. అందుకే అనువైననది ఇరు వైపుల పరిశుభ్రపరిచి దేవత వృక్షాలను పెంచాలన్నారు. మార్కాపురం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టుకు, నల్లమల గుండా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో నీరు ప్రవహిస్తున్నది కనుక ఈ నదీ పరివాహక ప్రాంతాన్ని భవిష్యత్తులో పుష్కరాల ఘాట్‌కు ముస్తాబు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆకాంక్షించారు. ఈయన ఈ నాలుగు రోజుల ప్రయాణంలో నల్లమల లోని భైరవకోన, నెమలిగుండ రంగస్వామి ఆలయాలను, నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నల్లమల అడవులలో ఉన్న చెట్లను, ప్రకృతిని ఆస్వాదిస్తూ కొండల నడుమ పారుతున్న సెలయేర్ల దృశ్యాలను కనువిందుగా దర్శించుకోవడం జరిగిందన్నారు. ఈ రోజు అన్నపూర్ణదేవి అలంకార అవతారం రోజు ఈ సదవకాశం నాకు ఈ ఆలయంలో లభించినందుకు, మీతో మమేకమై భక్తిశ్రద్ధలతో ఈ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌గా పని చేసి రిటైర్డ్ అయిన తర్వాత హిందూ ధర్మ పరిరక్షణ చైర్మన్‌గా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. తనతో పాటు కొందరు యువకులు స్వచ్ఛందంగా తన మార్గాన్ని అనుసరిస్తూ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం రైతు నాయకుడు ఏరువ పాపిరెడ్డి మండలంలోని కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని ఆయనకు






అర్జున్‌ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# మైదుకూరు దసరా ఉత్సవాల్లో భక్తులను కనువిందు చేసిన పార్వతీదేవి అలంకారం





**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 13)**

మైదుకూరు పట్టణంలోని అమ్మవారిశాలలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం అమ్మవారు పార్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన అమ్మవారి దివ్యరూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుని, కనుల పండువగా నిలిచింది. అమ్మవారి దర్శనం కోసం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతుండటంతో మైదుకూరు పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కష్టంలో కన్నీళ్లు తుడిచిన ఎమ్మెల్యే ఏలూరి రోడ్డు ప్రమాద బాధితుడికి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.45 వేల సాయం



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబరు 13)**

రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మంచానికే పరిమితమైన నిరుపేదకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలిచారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి బాధితుడికి రూ.45 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజూరైంది. పర్చూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన పాలతోటి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ఘటనలో ఆయన కాలు ఫ్రాక్చర్ కావడంతో మంచానికే పరిమితమయ్యారు. మధ్యతరగతి కుటుంబానికి చెంది వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ పరిస్థితుల్లో బాధిత కుటుంబం తమ సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయం దృష్టికి తీసుకెళ్లింది. బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపట్టారు. ఆయన సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.45 వేల ఎల్ఓసీ మంజూరైంది. గుంటూరు కొత్తపేటలోని నుహా ఆసుపత్రిలో బాధితుడికి అవసరమైన వైద్యం అందించాలని ఆసుపత్రి డైరెక్టర్‌ను కోరారు. ఆపద సమయంలో తమ సమస్యను గుర్తించి వైద్య సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నేతలు బాధితుడి కుటుంబానికి అందజేశారు.

# మాచర్ల ప్రభుదాసు జ్ఞాపకార్థ ప్రార్థన కూడిక





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 13)**

ముటుకూరు గ్రామంలోని మంగళవారం ఎస్సీ కాలనీలో మాచర్ల ప్రభుదాసు (లేట్) మరియమ్మ స్వగృహం నందు జరిగిన స్వర్గీయ మాచర్ల ప్రభుదాసు (లోకో ఆపరేటర్, బండ్లమోడు) జ్ఞాపకార్థ ప్రార్థన కూడిక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వెస్ట్ గుంటూరు సినడ్ పల్నాడు ఫీల్డ్ ఎక్స్ యాక్టింగ్ బిషప్, ముటుకూరు ఏఈఎల్‌సి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం అధ్యక్షత వహించి దైవ సందేశాన్ని అందజేశారు ప్రభుదాసు ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ఆదరణ మాటలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ భగవంతుడు ప్రభుదాసు ఆత్మకు శాంతి కలుగజేయాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆదరణ ఓదార్పు నెమ్మది కలుగజేయాలని, ఆయన అందించిన సేవలను ప్రసాద్ కొనియాడారు. మరి కొంతమంది దైవ సేవకులు పాల్గొని దైవ సందేశాన్ని అందజేసి ఆదరణ మాటలు చెప్పారు. మొదటగా ప్రభుదాసు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రార్థనలు చేసి ఈ కూడికను ముగించారు. ప్రార్థనా కూడికలో పాల్గొన్న వారందరికీ స్వీట్, హాట్, ఫలహారతో పాటు కుటుంబ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు కటికల యేసుదానం, మరియమ్మ, మాచర్ల మోజేష్, డాకూరి, డేవిడ్ రాజు, పులిమేల బాబురావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పులిమేల అన్నారావు, కుటుంబ సభ్యులు మాచర్ల మరియమ్మ, మాచర్ల శోభన్‌బాబు, బంధువులు, రక్తసంబంధీకులు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల సీఎంకు చెదరని అభిమానం ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 13)**

బీసీల పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు చెదరని అభిమానం ఉందని టిడిపి తో బీసీ కులానికి అన్నదమ్ముల అనుబంధమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. టిడిపి సీనియర్ నేత మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ నేతలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 1987లో మాజీ సీఎం ఎన్టీరమారావు 20 శాతం రిజర్వేషన్లు తెచ్చి గ్రామస్థాయి నుంచి బీసీల నాయకత్వాన్ని పెంపొందించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ కులాల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలన్నీ రిజర్వేషన్లను కొనసాగించాయన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి పార్టీల ఘన విజయానికి బీసీ కులాలే కారణమన్నారు. బీసీల పై కక్షతో మాజీ సీఎం జగన్ 24 శాతానికి రిజర్వేషన్లు తగ్గించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, సీనియర్ టిడిపి నేత ఆదిరెడ్డి, మాజీ చైర్మన్ రామకృష్ణ, సౌరెడ్డి, గొంటు రవికిరణ్‌రెడ్డి, రాయపరెడ్డి, శివయ్య, ప్రభురాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో
# ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక వ్యూహం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 13)**

రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రకాశం జిల్లా సమగ్ర స్వరూపాన్ని మార్చేందుకు పటిష్టమైన చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సీఆర్‌డీఏ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలకు చెందిన ఉన్నతస్థాయి అధ్యయన బృందంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. స్మిత జె కుట్టుకట్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల నిపుణుల టీమ్ జిల్లాలోని ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలపై అధ్యయనం చేయడానికి ఇక్కడికి విచ్చేసింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో దాగి ఉన్న మూడు సెక్టార్లలోని (వ్యవసాయం, పరిశ్రమలు, సేవ రంగం) అపారమైన అభివృద్ధి అవకాశాలను వెలికితీయడం, ఇక్కడి సహజ సిద్ధమైన వనరులను అమరావతి రీజియన్‌లోని పొరుగు

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**

**రాష్ట్రాన్ని మూడు ఆర్థిక ప్రాంతాలుగా విభజించిన ప్రభుత్వం**

**తొమ్మిది జిల్లాల అమరావతి రీజియన్‌లో క్రియాశీలక ప్రాంతంగా 'ప్రకాశం'**

**సిఆర్‌డిఎ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతస్థాయి టీమ్‌తో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం**

**జిల్లా పురోగతికి అడ్డంకిగా ఉన్న ప్రతిబంధకాల తొలగింపు పై వినూత్న ప్రణాళికలు**



జిల్లాల వనరులతో అనుసంధానించడమే ఈ నివేదిక ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. బిపిసిఎల్, ఇండోసోల్ వంటి భారీ పరిశ్రమలు, ఇతర ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా రామాయపట్నం వద్ద పోర్టు నిర్మాణంతో పాటు దానికి అవసరమైన అనుబంధ మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు వెల్లడించారు. భారీ పరిశ్రమల రాక, రామాయపట్నం పోర్టు సేవలు ప్రారంభం కావడం వల్ల వాటి ఆధారిత అనుబంధ సంస్థలు, డౌన్‌స్ట్రీమ్ పరిశ్రమలు విస్తృతంగా ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టులు, అనుబంధ సంస్థల ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. జిల్లాలో పారిశ్రామిక పురోగతికి, మౌలిక సదుపాయాల విస్తరణకు, పెట్టుబడుల ఆకర్షణకు అడ్డంకిగా మారిన క్షేత్రస్థాయి సాంకేతిక, ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించడంపై కలెక్టర్ స్వయంగా సమగ్ర డేటా మరియు గ్రాఫికల్ విశ్లేషణతో కూడిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధ్యయన బృందానికి దిశానిర్దేశం చేశారు.

రవాణా సదుపాయాల మెరుగుదల, లాజిస్టిక్స్ పెంపు, మరియు ఎగుమతి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రకాశం జిల్లా ఎంతగానో అనుకూలమైనదని నొక్కిచెప్పారు. ముఖ్యంగా జిల్లాలోని గనులశాఖ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, పరిశ్రమల శాఖ, ఉద్యానవన శాఖ, సాగునీటి ప్రాజెక్టుల శాఖ, రోడ్లు, భవనాలశాఖ, మత్స్యశాఖ, వ్యవసాయశాఖ, సూక్ష్మ సేద్య అభివృద్ధి సంస్థ వంటి కీలక శాఖలను ఒకే వేదిక పైకి తెచ్చి, అంతర శాఖల సమన్వయం సాధించడం ద్వారా ఆర్థిక పురోగతిని పరుగులు తీయించవచ్చని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలు, గణాంకాల ఆధారంగా ఈ అధ్యయన బృందం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక నమూనా నివేదికను సమర్పిస్తుందని, దాని ఆధారంగా ప్రకాశం జిల్లా ప్రత్యేక పారిశ్రామిక ప్యాకేజీలు, మౌలిక ప్రాజెక్టులు, ఆర్థిక కేటాయింపులను పొందుతుందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రధాన ప్రణాళికాధికారి సుధాకర్‌రెడ్డి, మదన్ మోహన్, పరిశ్రమలశాఖ అధికారి శ్రీనివాసరావులతో పాటు సంబంధిత శాఖల జిల్లా అధిపతులు, రీజినల్ ప్లానింగ్ నిపుణులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ వార్డుల విభజన అస్తవ్యస్తం కమిషనర్ రామ్మోహన్‌రావుకు విన్నవించిన వైసీపీ నేతలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 13)**

పొదిలి నగర పంచాయతీ పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా, ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నగర పంచాయతీ కమిషనర్ రామ్మోహన్‌రావును మంగళవారం కలిసి తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా రాసి వినతి పత్రాన్ని అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించేలా చేసిన వార్డుల మార్పుల పై ఆయనకు వివరాలతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు కేవీ రమణారెడ్డి, పొదిలి పట్టణ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా శాస్త్రీయత లేకుండా వార్డుల విభజన చేశారని మండిపడ్డారు. లేని పక్షంలో ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, గూడూరి వినోద్, షేక్ మస్తాన్ వలి, దర్నాసి రామారావు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిర్‌ఫోర్స్ జవాన్ మల్లెబోయిన కిరణ్ మృతికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సంతాపం

**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 13)**



మండలంలోని వనిపెంట గ్రామానికి చెందిన ఎయిర్‌ఫోర్స్ జవాన్ మల్లెబోయిన కిరణ్ అనారోగ్య కారణాలతో నిన్న మృతి చెందడంతో, మంగళవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వనిపెంట గ్రామానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మిట్టమానుపల్లె గ్రామానికి చెందిన అరికోటం నారాయణ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఈ విషాద సమయంలో మనోధైర్యం కలగాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆకాంక్షించారు.



## 6 కుటుంబాలు టిడిపిలో చేరిక

**(షణ్ముఖ వెలుగు, లింగసముద్రం, అక్టోబర్ 13)**



లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన 6 కుటుంబాల వారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పల్లాల శివయ్య, పల్లాల నారాయణరెడ్డి, పిచ్చపాటి వెంకటయ్య, పల్లాల వీరబ్రహ్మయ్య, రొడ్డ యేసుదాసులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆయన చిత్తశుద్ధి తమను ఎంతగానో ఆకర్షించాయని, ఇకనుంచి ఆయన అడుగుజాడల్లో పనిచేస్తామని కొత్తగా చేరిన వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. గ్రామ నాయకులు పల్లపోతు వెంగళరావు, నీటి సంఘం చైర్మన్ బాసం పెద మాలకొండయ్య, వేముల రామారావు, కంచర్ల రవీంద్ర, పెన్నా మల్లికార్జున, పోకూరి కొండలరావు, ఒరుగంటి అనిల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి
## ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి
## దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 13)**



తెలుగుదేశం మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మూడో ఏడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసగిస్తున్నాడని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. మంగళవారం అద్దంకి అంబేద్కర్ భవన్లో దళితులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన పై నీలం నాగేంద్రరావు మాట్లాడారు. 2024 ఎన్నికల అప్పుడు కూటమి పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ మూడో ఏడు లో కూడా ముందడుగు వేయలేదన్నారు. అలాగే డీఎస్సీ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ తమ పార్టీ కార్యకర్తలకు అర్హత లేకపోయినా స్పోర్ట్స్ కోట పేరట ఉద్యోగాలు కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులకు మాత్రం నోటిఫికేషన్ ఇవ్వకుండా దగా చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండాూజ, ూ వర్గీకరణ చేసి తాంబూలాలు ఇచ్చాం,తన్నుకు సావుండంటూ ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగాల రోస్టర్ ను వంద శాతం నుండి 200 శాతానికి పెంచి మోడీ అమిత్ షా కనుసన్నల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ఎస్సీ ఎస్టీల నోర్లు కొడుతున్నారు. అలాగే గత ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి కనీసం ఆ పథకాలపై సమీక్ష కూడా చేయలేదన్నారు. మొదట ఏడు ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు బడ్జెట్ విడుదల చేసి బాహుబలి సెట్టింగులు వేసి తెలుగుదేశం మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు ఫోటోలు దిగారే కానీ రుణాలు విడుదల చేయలేదన్నారు. రెండవ సంవత్సరం బడ్జెట్ విడుదల చేసి రుణాలు బ్యాంక్ అకౌంట్లో వేస్తున్నామని చెప్పి మంత్రులు కార్పొరేషన్ల చైర్మన్లు ఎస్సీ ఎస్టీ బీసీల చెవుల్లో చంద్రబాబు పూలు పెట్టారన్నారు. అలాగే పరిశ్రమల అభివృద్ధి పేరట అంబానీ ఆదానీలకు లక్షలాది ఎకరాలు 99 పైసలకే ఇస్తున్న అమరావతి చంద్రబాబు ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్ళు అవుతున్న స్మశాన స్థలాలు మాత్రం ఇవ్వటం లేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు స్మశాన స్థలాల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వ స్థలాలు లేని చోట వ్యవసాయ భూములు మార్కెట్ రేట్ ప్రకారం కొని ఇవ్వాలని జీవోలు ఇచ్చి కూడా చంద్రబాబు ప్రభుత్వం దళితులకు స్మశాన భూములు ఇవ్వడం లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో,ఎయిర్పోర్టు, పోర్ట్ ల పేరుతో నే కాక లక్షలాది ఎకరాలు భూతర్పణ ఆదాని అంబానీలకు చేస్తున్న ప్రభుత్వం దళితులకు స్మశాన వాటికలు కేటాయింపులో కూడా కుల వివక్ష అంటరానితనం పాటిస్తుందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల ఆర్థిక అభివృద్ధిపై అణిచివేత కొనసాగిస్తూ ఎస్సి, ఎస్టీ బీసీలకు సబ్సిడీ రుణాలకు చాప చుట్టిందన్నారు. యోగ డే పేరుతో మోడీ పుట్టినరోజు పేరుతో దించ డాన్స్ పేరుతో వేలకోట్ల రూపాయలు ప్రజల పన్నులను దుర్వినియోగం చేసి అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను మరింత అప్పుల్లోకి కూటమి ప్రభుత్వం తీసుకొని వెళ్ళింది అన్నారు. ఇస్తా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం ఎస్సీ ఎస్టీ బీసీలను ప్రలోభ పెట్టటానికి వర్గానికి కోటి రూపాయలు చొప్పున ఎమ్మెల్యేలకు మంజూరు చేసిన చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ బీసీల సబ్సిడీ రుణాలకు జిల్లాకు 10 కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయాలన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి, సంక్షేమ నిరోధక కుటమి ప్రభుత్వశీ ఎన్నికల అప్పుడు ఓట్ల కోసం ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య,మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం, దేవరపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందయ్యకు వీల్ చైర్ అందజేత



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 13)**

ప్రజాసత్తా ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎం మహమ్మద్ అయూబ్ ప్రజాసత్తా-దివ్యాంగుల సత్తా ఉపాధ్యక్షులు ఆవుల గోవిందయ్యకు వీల్ చైర్ ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పులగర శోభనబాబు మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కొరకు 2004 నుంచి దివ్యాంగుల సత్తా ఏర్పాటు చేసి వేలాది మందికి దివ్యాంగులకు, విస్తృత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు, సహాయ, సహకారాలు అభినందనీయమని పులగర అభినందించారు. జిల్లాలోని దివ్యాంగులు వారి సమస్యల పట్ల, ఆర్థో, వినికిడి లోపం కలిగిన విద్యార్థినిల ఉచిత హాస్టల్ వసతుల కొరకు 9989 38593 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, అక్టోబర్ 13)**

మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెలిగండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.22 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో గొడ్డలి పార్టీ నాయకులు ఈ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా భ్రష్టు పట్టించారని ఇప్పుడు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు అభివృద్ధిని పక్కన పెట్టి అరాచకాలు వేధింపులు భూకబ్జాలకు కేర్ అఫ్ అడ్రస్ గా మార్చి ప్రజా విశ్వాసం కోల్పోయారని అదే మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమం తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని త్వరలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండలపార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల నాయకులు, వెలిగొండ గ్రామ తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కంభంలో తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం





## తుప్పుపట్టిన పైపును తొలగించి కొత్త ఐరన్ పైపు ఏర్పాటు
## ఈఓ పి కృష్ణారెడ్డికి సంగావీధి ప్రజల కృతజ్ఞతలు

**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 13)**

మండలంలోని కంభం గ్రామ పంచాయతీ పరిధిలోని సంగావీధి రంగస్వామి దేవాలయం ప్రాంతంలో తాగునీటి సమస్యకు అధికారులు తక్షణ పరిష్కారం చూపించారు. ఆ ప్రాంతానికి ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి తాగునీటిని సరఫరా చేసే ఐరన్ పైపు తుప్పుపట్టి పాడైపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కంభం ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. కృష్ణారెడ్డి వెంటనే స్పందించి, పంచాయతీ సిబ్బందితో పాడైపోయిన పైపును తొలగించి, దాని స్థానంలో కొత్త ఐరన్ పైపును ఏర్పాటు చేయించారు. దీంతో తాగునీటి సరఫరాకు మార్గం సుగమమైంది. తాగునీటి సమస్యను పరిష్కరించడంలో తక్షణ చర్యలు తీసుకున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. కృష్ణారెడ్డికి సంగావీధి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం 2 పంచాయతీ అభివృద్ధి అధికారి షేక్ ఖాదర్ వలి, పంచాయతీ సిబ్బంది షేక్ ఖాసింపీరా, షేక్ బాషా, షేక్ ఇబ్రాహీం, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ
# సామ్రాజ్యం

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 13)**



నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత చైతన్య యోజన పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర పొలిటికల్ ఎసెన్స్ కమిటీ సభ్యురాలు మీసాల సామ్రాజ్యం మంగళవారం తెలిపారు. ప్రజాక్షేత్రంలో తమ సత్తా చాటుతామని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో యువతకు అవకాశం ఇస్తున్నట్లు సామ్రాజ్యం తెలియచేశారు. ఆసక్తి గలవారు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తమ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని సామ్రాజ్యం తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com